4/12/26, 4:23 PM IMG_3989.HEIC

# మాదిరాజు వారి 'ఆనందధుని'

శ్రీ శివలెంక ప్రకాశరావు

ప్రతిజీవీ ఈ భూమి మీద పడింది మొదలు మళ్ళీ ఆ పరమాత్మలో లీనం అయ్యేంతవరకూ, సముద్ర గర్భంలో కలిసే నదిలాగా తన శక్తి యుక్తులన్నీ ఉపయోగించుకొని ప్రతికూల వాతావరణాన్నీ, పరిసరాలనూ తన కనుకూలంగా మార్చుకొంటుంది. ఇదంతా జీవి ప్రతి క్షణమూ మృత్యుదేవత కబంధహస్తాలలోంచి తప్పించుకోవడానికి కొనసాగించే జీవయాత్ర. ఇట్లాంటి ప్రయత్నంలో పొందిన సంపూర్ణ విజయానికి ఒక ప్రతీకవంటిదే 'సతీసావిత్రి కథ.'

వ్యాసప్రోక్తమైన ఈ కథను అరవిందులు ఒక ఆధ్యాత్మిక ఆధునిక మహాకావ్యంగా మలిచినారు. అరవిందుల దృష్టిలో సావిత్రి సాక్షాత్తు గాయత్రీ స్వరూపిణియగు సావిత్రియే! మృత్యువునకూ, పునర్జీవనానికీ ఒక సేతువు. తమస్సును హరించిన ఒక దివ్య కాంతి. అశ్వము ఆధ్యాత్మిక శక్తికి ఒక ప్రతీక. అందుకనే అశ్వపతి ఆత్మజ్ఞానంకోసం నిరంతరమూ అన్వేషించే ఒక సాధకునకు ప్రతీక. అతడొనర్చిన పద్దెనిమిది సంవత్సరాల తపశ్చర్య ఒక ఆధ్యాత్మిక యోగసాధన.

ఇట్లాంటి మహద్గ్రంథాన్ని చదివిన తరవాత మాదిరాజు రంగారావుగారికి కలిగిన భావపరంపరయే ఈ 'ఆనందధుని' కావ్య స్వరూపం.

ఒక విశేష దశలో మనస్సుపొందే ఆరోహణ పరంపరను మానవుని జీవయాత్రగా భావించి దీనిని మూడు దశలుగా కవి విభజించినారు. ఇలా విభజించటంలో ఒకవిశేషమున్నది. అరవిందుల అశ్వపతి సంతానంకోసం చేసిన యోగాభ్యాసము మూడు భాగాలు అందులో మొదటిది వ్యక్తిగా ఆధ్యాత్మిక సిద్ధిని పొందడం. రెండవది మానవుల ప్రతినిధిగా చైతన్య భూమికలను సాధించడం. ఇక మూడోది విశ్వమంతకూ దివ్యచైతన్యం కలిగే నూతనసృష్టి, జరిగే విధానాన్ని కనుక్కోవడం.' మనస్సుకతీతమైన ఈ తత్వాన్ని అతి మానసమంటారు అరవిందులు.

'తైత్తిరీయోపనిషత్తులో చెప్పిన అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశాలలో విజ్ఞానమయం బుద్ధికాదనీ, అదే అతిమానసమనీ అరవిందుల అభిప్రాయం.

ఈ సర్వజగత్సృష్టికి 'జ్ఞానశక్తి, ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి' అను మూడునూ అత్యంతావశ్యకములు. మొదటిదగు జ్ఞానమును బట్టి సృష్టి చేయవలెననెడి ఇచ్ఛ, దానినిబట్టి క్రియారూపము ధరించుట సంభవించును. జ్ఞానేచ్ఛల సమన్వయ స్వరూపమే ఒక మహాశక్తి. కావున అతిమానసమనగా జ్ఞానేచ్ఛల రూపమున వెలికి విస్తృతమగు సచ్చిదానందమే'!

ఈ సృష్టిలో అతిమానస దివ్యచేతన మూడు రూపములను ధరించినట్లు కనవచ్చు. అందులో మొదటిది వస్తుజాతపు అఖండైకత్వమున ప్రతిష్ఠితమైన రూపము రెండవది ఏకమున అనేకము, అనేకమున ఏకము అభివ్యక్తమగుట కాధారమై విలసిల్లునట్లుగా ఆ ఏకత్వమును మలచిన రూపము. మూడవది నానావిధములగు వ్యక్తిత్వావిష్కారమున కాధార భూతమగునట్లుగా ఆ ఏకత్వములో మార్పుచెందించిన రూపం. అసలు సావిత్రి మహాకావ్యమే మూడు భాగాలుగా అరవిందులచే వ్రాయబడింది. 'ఆయన దృక్పథానికి మూడు ఆధారాలున్నాయి. పరిణామక్రమం క్రిందునుంచి ఎలా పైకి పోతున్నదో, అలాగే పైనుంచి క్రిందికి దిగటంకూడా ఉంది. ఇది రెండూ ప్రక్కప్రక్కనే జరుగుతూ ఉన్నాయి అనేది మొదటిది. రెండవది: ఈ ప్రయాణాలలో ఏ దశకా దశలో ఒక ఐక్యత, ఒక పూర్ణత కనబడుతుంది. మూడవది: అతీత మనసు [Super mind] భావన. ఈ మూడింటి ఆధారంగానే దాదాపుగా వారి ['The life divine'] రచన సాగింది!

ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని మాదిరాజువారు 'ఆనందధుని' మూడు భాగాలుగా విభజించినారు.



https://drive.google.com/drive/folders/10navgc6-ThX6QJ0w2ZZCxe7KMfDX82Uw 1/1

4/12/26, 6:41 PM IMG_3990.HEIC



మొదటిది పరిమళవలయం. ఇది మనస్సుకు ప్రతీక. ఆధ్యాత్మిక యోగసాధనలో తొలిమెట్టు మనస్సేగదా! సంకల్ప వికల్పాత్మకమైన అంతఃకరణమే మనస్సు.

'తక్షణం మేల్కొంది
కాంతిబిందువై
పొంగింది రేఖలుగా
కరగిపోతూ తమోరాశి' అంటూ ప్రారంభించ

బడింది. అవిద్య కారణంగా నిజాత్మ మానసిక అహంకారంతో కప్పబడి ఉంది. అదే 'తమోరాశి.' అది కరిగి నిజాత్మను పొందడాన్నే దివ్యజీవనమంటారు.

'మనస్సు భేదదృష్టి ప్రధానం. సచ్చిదానందము ఏకత్వ లక్షణోపేతం. ఈ రెంటికీ సామరస్యాన్ని చేకూర్చే తత్త్వమే అతిమానసం.' 'మనపరిణామం సచ్చిదానందంనుంచి మొదలుపెట్టి—పదార్థము, ప్రాణము, మనస్సుదాకా వచ్చి ఆగింది. ఒక్కదూకు దూకి ఈ మనస్సు—అతీతమనస్సును, అక్కడనుండి సచ్చిదానందమును అందుకుంటే పరిణామక్రమం పూర్తవుతుంది.'

అందుకే ఇది చదివేవరికి కవిమనస్సులో ఏదో ఒక కాంతిరేఖ ప్రవేశించి పూర్వమున్న తమోగుణం నశించింది. అంతవరకూ అనుభూతి కందని ఒక మనోజ్ఞ రూపం హిరణ్య గర్భంనుంచి ఓంకారం వలె పుట్టి ఆత్మకు ఆనందాశ్రుతిని ఇచ్చింది. ఎక్కడయితే సూర్యాది తేజస్స్వరూప పదార్థాలుంటాయో అదే హిరణ్యగర్భం.' అందుకే కవికి ఈ 'కల్పన వాస్తవంగానూ, స్థావరం జంగమంగానూ, శూన్యం సంభృతంగానూ కనబడి, కాలం తెలివి పొందింది' అన్నట్టు ఒక దివ్యానుభూతి కలిగింది. 'శాకీక వనమంతా కొత్త వెలిదితో విప్పరించి, వాస్తవ జగత్తనిపించింది. చీకటి వెలుగులో కలిసిపోయి ప్రకృతి కొత్తకాంతులను విరజిమ్ముతోందన్నట్టు కవి అనుభవ దర్పణంలో ప్రతిబింబించింది.

'అతి మానసచేతన మొదటి దశలో నామరూపాలన్నీ వేరుగా కాక, ఆ అనంత దివ్యశక్తి విశుద్ధభావనారూపాలుగా వెలొందుతాయి'. అంటే ఈ స్థితిలో చిదాత్మకూ, అక్షయాత్మకూ భేదముండదు. జడవస్తువిది, ఇది ఆత్మవస్తువు అనే భేదం కనబడదు. సర్వమూ ఆత్మయొక్క రూపవిశేషంగానే భాసిస్తుంది.'

ఇంకాకొన్ని శతాబ్దాలు 'నింగిలో కదలిపోయే మబ్బుల్లా' గడిచిపోయేసరికి జీవిత చక్రం ఎగజిమ్మిన దుమ్మంతా అణగిపోయి ఆత్మతేజం వెలుగొందింది కవికి. నిద్రాగుహనుంచి మనస్సు బయటపడింది. అంటే ధర్మం మేల్కొన్నదన్నమాట. గుహ తమో గుణానికి, నిద్రాణమైన ధర్మానికి ఒక ప్రతీక. ఎప్పుడయితే మనస్సు ఆక్రమించిన తమస్సు విడిపోయిందో, అప్పుడే జీవితాన్వేషణలో పొందిన అశాంతి వలయం చెరిగిపోయింది. అహంకారమూ, బిడియమూ అణగిపోయి ప్రశాంతత ఏర్పడింది.అందుకే 'మొక్కకు వెలుగూనీరూ' ఎంత ముఖ్యమో 'మెలకువకు అనుభవం, వివేకం' అంతే ముఖ్యమంటాడు కవి. సావిత్రి కథలోకూడా ఆమె వివేకంవల్లనే యముడు మారాడు కదా!

మానవుడు నిత్యమూ సాగించే జీవన్మరణ పోరాటం సురాసురుల సంఘర్షణవంటిది. రాపిడివల్ల నిప్పుపుట్టినట్టు, ఈ సంఘర్షణలోనే జీవితసత్యానికి ఒక ఋజుమార్గం దొరుకుతుంది. ఈ 'పథంలోని మానసికమైన మందరశిల్పారే దేవతలు.' అంటాడు కవి. మనసు నిత్యమూ ఆరాధించే వస్తువే మన మనఃఫలకంపై ఒక రూపాన్ని చిత్రీకరించుకుంటుంది. అదే మనకు ఆరాధ్య దేవతగా పరిణమిస్తుంది.

అతి మానస చేతనం యొక్క ప్రథమదశలా ఉండేస్థితిని కవి ఇలా వివరించారు.

'ఇక్కడ ఎక్కడఉంది
వివిధవస్తువిభేదం
ఉంది ఇక్కడ ఒకటే
ఆత్మ కళావైవిధ్యం.

మౌనానికి ధ్యానానికి
వ్యాఖ్యానంగా ఉండిస్థితి
లౌకికమూ వాస్తవమూ
దాటుతున్నాయి మనోదశలు...'

అంటే ఆత్మస్వరూప మొక్కటే శోభిల్లుతున్నదన్నమాట. ఇదే నిర్గుణ పరబ్రహ్మస్వరూపం. ఇందులో సగుణోపాసనలో ఉండే విభేదాలు కానరావు. ఇదే అశ్వపతి మహారాజు పొందిన ఆదిశక్తి దివ్యానుభూతి. అదే కవికూడా పొందినాడు. ఈ స్థితి 'బరువు మోసిన



https://drive.google.com/drive/folders/10navgc6-ThX6QJ0w2ZZCxe7KMfDX82Uw 1/1

4/12/26, 6:42 PM IMG_3990.HEIC



మొదటిది పరిమళవలయం. ఇది మనస్సుకు ప్రతీక. ఆధ్యాత్మిక యోగసాధనలో తొలిమెట్టు మనస్సేగదా! సంకల్ప వికల్పాత్మకమైన అంతఃకరణమే మనస్సు.

'క్షణం మేల్కొంది
కాంతిబిందువై
సాగింది రేఖలుగా
కరిగిపోతూ తమోరాశి' అంటూ ప్రారంభించబడింది. అవిద్య కారణంగా నిజాత్మ మానసిక అహంకారంచే కప్పబడి ఉంది. అదే 'తమోరాశి.' అది కరిగి నిజాత్మను పొందితేనే దాన్ని దివ్యజీవనంటారు.

'మనస్సు భేదదృష్టి ప్రధానం. సచ్చిదానందము ఏకత్వ లక్షణోపేతం. ఈ రెంటికీ సామరస్యాన్ని చేకూర్చే తత్త్వమే అతిమానసం.' 'మనపరిణామం సచ్చిదానందంనుంచి మొదలుపెట్టి—పదార్థము, ప్రాణము, మనస్సుదాకా వచ్చి ఆగింది. ఒక్కదూకు దూకి ఈ మనస్సు—అతీతమనస్సును, అక్కడనుండి సచ్చిదానందమును అందుకుంటే పరిణామక్రమం పూర్తవుతుంది.'

అందుకే ఇది చదివేసరికి కవిమనస్సులో ఏదో ఒక కాంతిరేఖ ప్రవేశించి పూర్వమున్న తమోగుణం నశించింది. అంతవరకూ అనుభూతి కందని ఒక మనోజ్ఞ రూపం హిరణ్యగర్భంనుంచి ఓంకారం వలె పుట్టి ఆత్మకు ఆనందాకృతిని ఇచ్చింది. ఎక్కడయితే సూర్యాది తేజస్స్వరూప పదార్థాలుంటాయో అదే హిరణ్యగర్భం.' అందుకే కవికి ఈ 'కల్పన వాస్తవంగానూ, స్థావరం జంగమంగానూ, శూన్యం సంభృతంగానూ కనబడి, కాలం తెలివి పొందింది' అన్నట్టు ఒక దివ్యానుభూతి కలిగింది. 'శాకిక వనమంతా కొత్త తెలివితో విప్పారించి, వాస్తవ జగత్తనిపించింది. చీకటి వెలుగులో కలిసిపోయి ప్రకృతి కొత్తకాంతులను విరజిమ్ముతోందన్నట్టు కవి అనుభవ దర్పణంలో ప్రతిబింబించింది.

'అతి మానసచేతన మొదటి దశలో నామరూపాలన్నీ వేరుగా కాక, ఆ అనంత దివ్యశక్తి విశుద్ధభావనారూపాలుగా వెలుగొందుతాయి'. అంటే ఈ స్థితిలో చిదాత్మకూ, అన్యాత్మకూ భేదముండదు. జడవస్తువిది, ఇది ఆత్మవస్తువు అనే భేదం కనబడదు. సర్వమూ ఆత్మయొక్క రూపవిశేషంగానే భాసిస్తుంది.'

ఇంకాకొన్ని క్షణాలు 'నింగిలో కరిగిపోయే మబ్బుల్లా' గడిచిపోయేసరికి జీవిత చక్రం విగజిమ్మిన దుమ్మంతా అణగిపోయి ఆత్మతేజం వెలుగొందింది కవికి. నిద్రాగుహనుంచి మనస్సు బయటపడింది. అంటే ధర్మం మేల్కొన్నదన్నమాట. గుహ తమోగుణానికీ, నిద్రాణమైన ధర్మానికీ ఒక ప్రతీక. ఎప్పుడయితే మనస్సు ఆక్రమించిన తమస్సు విడిపోయిందో, అప్పుడే జీవితాన్వేషణలో పొందిన అశాంతి వలయం తెగిపోయింది. అహంకారమూ, బరువూ అణగిపోయి ప్రశాంతత ఏర్పడింది.అందుకే 'మొక్కకు వెలుగూనీరూ' ఎంత ముఖ్యమో 'మెలకువకు అనుభవం, వివేకం' అంతే ముఖ్యమంటాడు కవి. సావిత్రి కథలోకూడా ఆమె వివేకంవల్లనే యముడు మారాడు కదా!

మానవుడు నిత్యమూ సాగించే జీవన్మరణ పోరాటం సురాసురుల సంఘర్షణవంటిది. రాపిడివల్ల నిప్పుపుట్టినట్టు, ఈ సంఘర్షణలోనే జీవితసత్యానికి ఒక బంగారుమార్గం దొరుకుతుంది. ఈ 'పథంలోని మానసికమైన మందిరశిల్పాలే దేవతలు.' అంటాడు కవి. మనసు నిత్యమూ ఆరాధించే వస్తువే మన మనఃఫలకంపై ఒక రూపాన్ని చిత్రీకరించుకుంటుంది. అదే మనకు ఆరాధ్య దేవతగా పరిణమిస్తుంది.

అతి మానస చేతనం యొక్క ప్రథమదశలా ఉండేస్థితిని కవి ఇలా వివరించారు.

'ఇక్కడ ఎక్కడఉంది
వివిధవస్తు విభేదం
ఉంది ఇక్కడ ఒకటే
ఆత్మ కనావైవిధ్యం.

మౌనానికి ధ్యానానికి
వ్యాఖ్యానంగా ఉండేస్థితి
లౌకికమూ వాస్తవమూ
దాటుతున్నాయి మనోదశలు...'

అంటే ఆత్మస్వరూప మొక్కటే శోధింపబడుతున్నదన్నమాట. ఇదే నిరుపమ పరబ్రహ్మస్వరూపం. ఇందులో సగుణోపాసనలో ఉండే విభేదాలు కానరావు. ఇదే అశ్వపతి మహారాజు పొందిన ఆదిశక్తి దివ్యానుభూతి. అదే కవికూడా పొందినాడు. ఈ స్థితి 'బరువు మోసిన



https://drive.google.com/drive/folders/10navgc6-ThX6QJ0w2ZZCxe7KMfDX82Uw 1/1

4/12/26, 6:42 PM IMG_3992.HEIC



పోయేవాడు మధ్యలో దించుకొని కాసేపు విశ్రాంతి పొందుతున్నట్లుంది' ఇందులో మానవ శరీరానికి ఏ పీకూచింతా లేదు.

ఇంకా కొన్ని క్షణాలు గడిచాయి.

'ప్రకాశమాన ఆలోచనకూ
క్రియాత్మక వర్తనకూ మధ్య
సూక్ష్మలోకం మంచుతెరవలె
మృత్యునిరంకుశత్వంమండి
స్వాతంత్ర్యం పొందింది మనస్సు'

'సచ్చిదానందంలోవున్న సత్యాలను దర్శించి వాటి అభివ్యక్తి స్వరూపాన్ని నిర్ణయించడానికి జ్ఞానశక్తి తోడ్పడుతుంది. నిర్ణయించబడిన వాటిని ఆయా దేశకాలాలలో అభివ్యక్త మొనర్చడానికి ఇచ్ఛాశక్తి పనిచేస్తుంది, ఇటూ 'సచ్చిదానందంలో అంతర్నిహితంగా వున్నదానికి ఒక రూపమిచ్చే జ్ఞానమే ఋతచిత్. అదే సంకల్పం. అది అవ్యక్త సమన్వితం. ఈ దివ్యచేతనలో ఒప్పు తత్త్వమే ఈశ్వరుడు.' మన మ్సులో ఆతనియందు సంకల్పం కలదమే మృత్యుగహ్వరంనుంచి విడివడటం. అందుకే కవి 'గగన రహస్యం బద్దలైందనీ, శబ్దధుని అవహించిందనీ' అంటాడు. ఈ స్థితిలో మనస్సొక అందమైన ప్రవాహరూపంగా మారి, నిద్రలో సాగిన వాంఛాలత కళ్ళలో పుష్పించింది. ఆశలు పసిడి మొగలివటంవలె వికసించాయి'.

దాంతో 'తలయెత్తిన ఆశ్చర్యంతో
నిలిచింది స్వరం క్రిందికి దిగి'.

అంటే సచ్చిదానందం క్రిందికి దిగిందన్నమాట. దీనికి అరవిందుల 'The Divine descends from pure existence through the play of Consciousness-Force and Biss and the Creative medium of super-mind into Cosmic being; we ascend from Matter through a developing life, soul, and mind and the illuminating medium of super mind towards the Divine being.' (The Life Divine—The seven fold of Being — Chapter 27)మాట లాధారము.

మనస్సప్పుడు ఒకవిధమైన 'అనిర్వచ్య సంస్కారగంధం' పొందింది. భూమిని ఆకాశంవలె, ఆకాశాన్ని కాంతివలె ప్రకృతిని అనంతశక్తి' పరుసవేదిగా స్పృశించింది. ఆధ్యాత్మిక శక్తిముందు ప్రకృతిశక్తి తలవొంచింది. దాంతో 'ఆద్యాత్మికీ, ప్రాణ విశేషకూ, ఆత్మకూ, శరీరానికీ అవినాభావ సంబంధం' ఏర్పడింది. జీవిత గమన రీతిలో, హృదయస్పందనలయలో, శబ్దాలు తొలిచిచేసిన రమణీయ రసాకృతి మంత్రాక్షర ముఖంతో మనోవలయం' దాటింది ఆ దివ్యశక్తి స్వాత్మక స్వరూపం తన శక్తియుక్తులను ప్రసాదించటమే ఇది. 'నిశ్శబ్ద వలయం చీల్చుకొని స్వరతరంగాలు ఒక సంగీత చిత్రంలా' అవతరించింది. దాంతో 'స్వర్లోకం శారీరక జగత్తును స్పృశిస్తూ కదలిపోయింది. జన్మాంతర వాసనాబలంతో హృదయాకాశం వెలుగొందింది.'

ఆ సమయంలో కలిగే అనుభూతిని

'శక్తిసౌందర్యకాంతి
ప్రవహిస్తోంది నాలోకి
ఆనందసుమ పరిమళం
ప్రసరిస్తోంది నానుండి'

అనే పదాలో ప్రతిధ్వనింపచేసినాడు కవి. ఆదిశక్తి సాక్షాత్కారంతో అశ్వపతి మహారాజు పొందిన ఆత్మజ్ఞాన ఘట్టం చదివినప్పుడు కవికి కలిగిన ఆనందానుభూతియే ఇది.

ఈ 'పరిమళ వలయం' మూడు ఘట్టాలుగా విభజింపబడింది. సప్తవ్యాహృతులుగా చెప్పబడిన భూః, భువః, సువః, మహః, జనః, తపః, సత్యం —అనువాటిలో మొదటి మూడునూ శరీరప్రాణ మనస్తత్వములకూ, చివరిమూడునూ సత్య తపోజనర్లోకములు, సచ్చిదానందములకు సంజ్ఞలు. వాటి నడిమిది మహస్సు అతిమానసానికి సంజ్ఞ' అన్నారు అరవిందులు. ఇది 'అపరార్థ, పరార్థాలకు ఒక వారధిగా ప్రకాశిస్తోంది' అరవిందుల దృష్టిలో. శరీరప్రాణ మనస్తత్వాలకు ఏర్పడిన సమన్వయ దృక్పథమే ఈపరిమళ వలయం. అదే 'స్వర్లోకం కదలిపోతూంది స్పృశిస్తూ శారీరక జగత్తును' అనే పదాలలో ధ్వనిస్తోంది.

'మనస్సు (mind) అతీత మనస్సు (super mind)కు చేరే ముందు ఉన్నత తర మనస్సు (Higher mind), ప్రకాశాన్విత మనస్సు (Illumined mind), స్వతఃస్ఫురణ మనస్సు (Invitive



https://drive.google.com/drive/folders/10navgc6-ThX6QJ0w2ZZCxe7KMfDX82Uw 1/1

4/12/26, 6:42 PM IMG_3993.HEIC



mind), ఉపరితనమ్ము (Over mind) అనే 4 మజిలీలు చేయా లంటారు అరవిందులు'.

ప్రపంచమంతటా ఒకే ఆత్మతత్త్వము నిండిఉన్నది. కాని దాని రూప విశేషాలు మాత్రం అనేకం. ఇట్లా 'కేంద్రీకృతమైన చిదాత్మయే, సర్వాత్మకమైన పరమాత్మకంటె వేరయిన జీవాత్మ. ఈ భిన్నత్వం సృష్టిలో వ్యావహారిక ప్రయోజనానికేగాని, వస్తుతః వేరుకాదు. సర్వాత్మకుడైన పరమాత్మ అన్నిజీవాత్మలుగా తానే అవి తెలిసియుండును. అయినప్పటికీ ప్రతిజీవాత్మతోనూ ప్రత్యేక సంబంధాన్ని పెట్టుకోవడంతోపాటు, ప్రతిజీవాత్మలోనుంచీ ఇతర జీవాత్మలతోకూడ సంబంధాలను పరమాత్మ నెలకొల్పు కొంటాడు. ఇక జీవాత్మ తానొ పరమాత్మయొక్క ఒక రూప విశేషమే అన్న విషయం తెలిసికొని, అటు ఆ పరమాత్మతోనూ, ఇటు ఇతర జీవాత్మలతోనూ తన ఏకత్వం అనుభవించ గలగటంతోపాటు, ఆ ఏకత్వంలోనే భిన్నత్వంలో తన ప్రత్యేక వ్యక్తిత్వాన్ని నెలకొల్పుకొనుచూ ప్రత్యేక సంబంధాలను కలిగిఉండే స్థితిలో ఉంటుంది'. అంటే అతిమానస దివ్య చేతనయొక్క రెండవదశలో 'వ్యష్టిత్వ భావనను కోల్పోకుండానే మన ఆత్మ, ఆ పరమాత్మతో ఏకత్వాన్ని అనుభవిస్తూ, తన ప్రత్యేక వ్యక్తిత్వానకూడా అటుపరమాత్మతోనూ, ఇటు ఇతరులతోనూ ఏకత్వానుభూతిని పొందగలుగుతున్నమాట. అదే ఏకము అనేకంగా అభివ్యక్తమై, అనేకమింకా ఏకంగా ప్రకాశించడం'.

ఇదే ఆనందధునిలో 'ఇక్కడ ఎక్కడా లేదు చీకటి' అనే ద్వితీయఘట్టం. ఇది అంతఃకరణానికి ప్రతీక. పరంధామునితో సంబద్ధమైన ప్రకృతియే అంతఃకరణం.

'ఆలోచనాజల తరంగాలపై
శ్రేణులుగా రహస్యరూపాలు
వేసుకున్న ముసుగులు వదలుతూ
ఆలోచనా వాయు వీచికలపై
గుంపులుగా రహస్యరూపాలు
వేసుకున్న ముసుగులు తొలగబడుతూ'

అంటూ ప్రారంభించబడుతుంది.

ఇక్కడ 'రహస్య రూపాలు వేసుకున్న ముసుగులు వదలడం అంటే జీవాత్మ 'అహం' భావాన్ని (నేనేజ్ఞాతనని గ్రహించడం) వదిలి, అవిద్యమూలంగా ఏర్పడిన అజ్ఞానం నశించి, తాను ఆ పరమాత్మయొక్క అంశీభూతాన్నని (సోఽహం) తెలుసుకోవడం. ఈ సంస్కారవాసనాబలం ఒక్కనాటితో వచ్చేది కాదు. ఇది ఎన్నో జన్మలనుంచి తెచ్చుకున్న సంచితం. అందుకే 'వర్తమాన గగనతలంపై వెలిగే సూర్యగోళానికీ, మెరిసే చంద్రబింబానికీ' వీటి స్వరూపం బాగా తెలుసంటాడు కవి. అనే మనకు సాక్ష్యమున్నమాట.

జీవాత్మ పరమాత్మల ఏకత్వాన్ని కళ్ళకు గట్టినట్లు ఇక్కడ కవి గీసిన భావచిత్రం చూడండి. ఇది కవిశిల్పాన్ని తెల్పుతుంది

'శ్రేణులుగా రహస్య పదము లు
ఎన్ని యుగాలనాటివో
జంఝరా భావనలో
ఆరోం స్వరాలలో
ఏరోం రాగాలలో
మ్రోగే సంగీత ఏ లహరి
విశ్వమిస్తున్న మృదుధ్వని'.

తరవాత జీవాత్మ తన వ్యక్తిత్వాన్ని నెలకొల్పు కొంటుంది. అదే 'మింగింది ఆశ్చర్యాన్ని ఆనందం పర్యంతో' అనే పదాల్లో కనిపిస్తుంది. ఇది 'భూమికి క్రొత్త జీవనాన్ని ఇచ్చే తొలకరిలా ఉందంటాడు కవి.

ఇదే సందర్భంలో 'పరంపరగా అడుగడుగున దాగిన కవితా నిధులు అర్ధరాత్రం గాలుల సవ్వడివలె మనోభూమినుండి నక్షత్రాలు బయటికి తీస్తున్నాయి' అంటాడు కవి. నిజంగా, అనుభూతి సాంద్రత్యంపైనే కవిత జీవిస్తుంది.' ఎందుకంటె 'అనుభూతి అంతరిక్ష సంచలనం కలిగి ఉంటుంది. ఇది ఆత్మలోతుల్లోకి ప్రయాణం చేస్తుంది.' అందుకే 'అర్ధరాత్రం గాలుల సవ్వడిలా' ప్రతిధ్వనిస్తుంది. 'కవికి ఆలోచనా, అనుభూతి రెండు కనులు' అంటే మనకు కలిగిన గాఢానుభూతియే ఒక స్మృతిగా, చెరగని ఓ ముద్రగా మనస్సులో నిలిచిపోతుంది. అవకాశం కలిగినప్పుడు అదే ఒకరూపాన్ని చిత్రించుకుంటుంది. ఇది ప్రతి జీవికీ సామాన్య లక్షణం.

అలాగే పరమాత్మలో లీనమయిన జీవాత్మ తన వ్యక్తిత్వాన్ని తెలుసుకొని, అటు పరమాత్మలోనూ, ఇటు ఇతర జీవాత్మలలో



https://drive.google.com/drive/folders/10navgc6-ThX6QJ0w2ZZCxe7KMfDX82Uw 1/1

4/12/26, 6:43 PM IMG_3994.HEIC



మానవ ఏకత్వాన్ని అనుభవిస్తున్నది. అందులోనే భిన్నత్వంలో తన వ్యక్తిత్వాన్ని నిలుపుకుంటోంది.

ఇదే కవి గీచిన భావ చిత్రంలో చూడండి.

'భౌతిక రూపంలో వలయాలుగా
వికాస దశ పొందిన ఆత్మరూపం
పొందుతూంది స్మృతుల కదలికకు |
నవవర రసోత్పుల స్పర్శ '.

చివరి వాక్యం ఏకం అనేకంగా అభివ్యక్తమవడాన్ని తెలుపుతుంది. తరవాత కవి 'మలుపుకొని మెట్లు మెట్లుగా అవతరిస్తున్నాయి మెట్లు క్రిందినుండి పైకి పరంపరగా' అని అంటాడు. ఇవి సత్యలోకం నుంచి పైకి పోవటాన్ని, 'The sevenform chord of Beingలో చెప్పిన Matter, life, psyche, Mind -అనే ascent క్రమాన్ని సూచిస్తున్నాయి. ఆ తరవాతదేకదా అతీత మనస్సు. ఇక్కడ ఒక విధమైన ప్రశాంతత ఏర్పడుతుంది మనస్సుకు. ఇదే 'గాలి వినయంగా పక్కలకు ఒత్తిగిలిపోతోంది'—అనడంలో ధ్వనింపజేస్తాడు కవి.

ఈ స్థితిలో కవి ముఖంతో ఉదయంగూడుకట్టుకుంది. విరబూచిన తీగెల వరుసలుగా కళ్ళలో వెలుగులు ప్రసరిస్తున్నాయి. చైత్యభూమికను సాధించిన ఈ స్థితిలో భవిష్యత్తు తన అస్పష్టతను విడిచింది. జీవితం మృత్యురహస్యాన్ని తెలుసుకున్నది. మనస్సు ఉత్తేజంలో వెలుగుగా నాట్యం చేసింది. అగరుధూపంలా ఊహ కదలాడింది జీవితం ధన్యమయినట్లు కనవచ్చింది.'

అదే అంటాడు కవి చివరలో

'భగవంతుని రాగి కరస్పర్శతో
మహితమైనట్లుంది జీవితం
లేదు ఇక్కడ ఎక్కడా చీకటి
ఏ ఒక్క బిందువులోనూ.'

అని రంగారావు గారికి కలిగిన ఈ భావాలను చదివితే అరవిందుని తత్వాన్ని ఆయన ఎంతగా వంటపట్టించుకున్నారో అర్థమవుతుంది. అంతేకాదు, కాలిరిడ్జి చెప్పినట్లు ఆయనొక మహాకవిగానే కాక ఒక గొప్ప తత్త్వవేత్తగా మనముందు నిలుస్తారు. [No man was ever yet a great poet, without being at the same time a profound philosopher.]

ఈ ఘట్టము ఒకే భాగముగా తీర్చిదిద్దబడింది. పద్య వ్యాఖ్యానములో సత్యమునకు అనగా సత్యలోకమునకు సంబంధించిన విభాగమిది. 'అటు మనస్సుకూ ఇటు ఆత్మకూ మధ్యస్థితిని' తెలిపేది.

అతిమానస చేతనయొక్క మూడోదశలో 'జీవాత్మ పరమాత్మ తోనూ, ఇతర జీవాత్మలతోనూగల సంబంధాలకు మాత్రమే ఎక్కువ ప్రాముఖ్యాన్నియిస్తూ, వాటినే తన అనుభవ క్షేత్ర పరిధిగావించు కొంటుంది. కాబట్టి, జీవాత్మపరమాత్మలమధ్య దివ్యానందాన్ని కలిగించే ఒక విధమైన ద్వైతస్థితి ఇచ్చట దానికి కావలసిన సకల పరిణామాలతోనూ ఏర్పడుతున్నది.' కాని 'జీవాత్మ తాను పరమాత్మ వలనే ఏర్పడితినని, ఆ పరమాత్మ శక్తిమూలంగానే రూపొందితినని తెలుసుకొనియే ఉండును. తానా జగన్నాటక సూత్రధారియొక్క అంశమనియే తలంచును. కావున సర్వవిధములా స్వాతంత్ర్యాన్ని పొందినట్లుది భావించదు. సకలమునకు ఆధారమైన ఏకత్వమెంత సత్యమో, నానాత్వముకూడ అంతే సత్యము. ఒకటి ఉత్తర ధ్రువము కాగా రెండవది దక్షిణ ధ్రువము. 'మొదటిది అతీతకు మూలస్థానము: రెండవది దాని తుది పరిణామం' కావున 'సంపూర్ణానందాన్ని పొందడానికి జీవాత్మ పరమాత్మలు వేరువేరుగానే ఉండి, అవి రెండూ ఐక్యమొందుటే విశేషము.'

ఈ విషయాలను తెలియపరచునదే 'ఆనందధుని' లో మూడవది, చివరిదీఅగు 'ఆదిత్యవలయం'. ఇది ఆత్మకు ప్రతీక. ఇది 'సూర్యగోళహృదయంతోఉన్న చావులేని ప్రపంచం ! ఈ ఘట్టానికి చేరేసరికి ఎంత కాలంనుంచో 'ఉన్మీలితమైన కవి మనస్సు వాగతీతమైన విభూతి'ని పొందింది' 'తెర తొలగిన సత్యచిత్రంలా' జీవితం ప్రకాశించింది. లౌకిక భావం కరిగిపోయి లౌకిక రూపం మాత్రంమిగిలింది. ఆలోచన సముద్రంపై వీచే గాలికెరటంలాగా విడతెగకుండా కదలాడసాగింది. 'జీవ, నిర్జీవపదార్థాలలో ఉండే శక్తి రూపం అణువణువునా, సముద్రంలోని ప్రతి నీటి బిందువులోనూ ఉన్న సము దంతా ఒదిగిపోయింది.' చీకటిని విడిచిన ఉదయంలాగా ఊహ చావును వదిలేసింది.

అందుకే ఈ సమయంలో తన హృదయం

'వెలుగు కళ్ళనుండి
రాలుతూ నవ్వు పూలు
విరిసిన గగనం సదనంవలె ఉంది'

అంటాడు కవి. పరమాత్మతత్త్వం సూర్యునిలా ప్రకాశిస్తున్నది.



https://drive.google.com/drive/folders/10navgc6-ThX6QJ0w2ZZCxe7KMfDX82Uw 1/1

4/12/26, 6:43 PM IMG_3995.HEIC



అది స్వయం ప్రకాశశక్తిగలది. దానినుంచి వెలుగును పొందిందే జీవాత్మ. ఇది ఆపరమాత్మలో ఐక్యమొందటమే ముక్తి. బ్రహ్మానంద సదృశమైన అద్వైతస్థితిని అనుభవించటమే ఇక్కడ జీవిపొందిన ఆనందము. ఇది 'మట్టిలో ఆడుకునే పిల్లడికి వీధిలో దొరికిన ఆట వస్తువు'తో సమానమంటాడు కవి.

ఈ ప్రకాశాన్విత (Illumined mind) స్థితిలో 'నిన్నటి దాకా మిణుగురుల్లా మెరిసిన కళ్ళు సూర్యచంద్రబింబాల్లా' అయినాయి. నిర్గుణ పరబ్రహ్మోపాసనాస్థితికి రావడంతో ఇక్కడ అన్నీ 'భగవంతుని ఆలోచనలే! కనబడేవన్నీ 'ఆయనముఖాలే!' అందుకే కవికిక్కడ హరిహరాద్వైత తత్త్వం గోచరించింది.

అదే చూడండి ఆయన గీసిన భావచిత్రంలో

'వైకుంఠమూ కైలాసమూ రెండూ
రెండు భుజాలపై నిలచినట్లుంది
ఆవహించింది చైతన్యం, గంగఝరీ సదృశంగా
ఆకాశాన్ని వంచి, భూమిని అణచి
విరిసిన శక్తికి సంకేతంగా!

ఈ స్థితిలోనే 'భూతభవిష్యత్తులు వర్తమాన శిరానికున్న రెండు ముఖాలు'గా కనబడినాయి కవికి.

ఈ ఆనంద తన్మయత్వాన్ని కవి మాటల్లోనే చూడండి.

'తెరచుకొంది ఈ క్షణం
హిరణ్మయోజ్జ్వల కవాటం!
ఓంకారనాద సుందరంగా
హృదయ స్పందన లయలో'.

ఇందులో 'భావనకు కాంతినిస్తూ, అనుభూతికి ఒక ఆకారాన్నీ, గతినీ ప్రసాదించే హిరణ్మయకవాటం, ఓంకారం అనే రెండూ పూర్ణాత్మైక్యమును కదలించేవి. 'ఈ క్షణం' అనేది 'నవనవోన్మేషితమైన కాలం'. 'హృదయ స్పందనం'–జీవశక్తికి తార్కాణం. 'లయ'–నియతినీ, గతినీ చూపిస్తుంది.' ఇది తపోలోకాన్నిచేరిన దశ. సచ్చిదానందములో చిత్తుయొక్క దశ. ఇది స్వతః స్ఫురణ మనస్సు [Ittuitive mind]

దాని తరవాతదే జనులోకము ఇదే ఉపరిమనస్సు [cover mind] ఇక్కడికి చేసేసరికి మనుష్యుడు బ్రహ్మానందాన్ని పొందబోయే స్థితి కలుగుతుంది. ఇది 'తొలకరివానకు ముందుగా వీచే చల్లని గాలికి తలెత్తి ఒళ్ళుమరచి ఊగేవనం' వలె ఉందని ఉపమిస్తారు కవి. దాంతో ఎడారిలాఉన్న విషయం మటుమాయమయింది. 'మనస్సు తుపాను వెలిసిన ఆకాశంవలె ప్రశాంతంగా ఉంది. ఇదే స్థితిలో 'సూక్ష్మరూపంలో సృష్టి రహస్యం' అవగతమయింది. 'ఆ మహా శక్తి ప్రకృతినుంచి మనుష్యుడుదాటి ఆత్మసీమల్ని తాకింది'. దాంతో జీవాత్మ ప్రకాశించింది మళ్ళీ. అంటే 'పునస్సంజీవితమయిందన్న మాట.

'పదార్థమనేదే ఒక విధమైన ముసుగు కప్పుకున్న ప్రాణం. అందుకే పదార్థంలో ప్రాణం, ప్రాణంలో మనస్సూ ఉన్నాయి. కాబట్టి మానవుని మనస్సు అనుక్షణమూ భగవంతునివైపూ, సచ్చిదానందంవైపూ, అమృతత్వంవైపూ పరుగులుతీస్తూ ఉంటుంది; ఎప్పటికప్పుడు ఎన్నో పరిణామాలను పొందుతూ ఉంటుంది.' అందుకే సృష్టి ప్రథమ రూపదశనా బీజంనుండి బ్రతుకులోని చిర భూత సంస్కారవృక్షంవరకూ ప్రకృతిలోని రూపవికాసమే ప్రాణలోని జీవ స్పందన'మంటారు కవి. ఈ విషయాన్నే గోపీచంద్ మాటల్లో చూడండి.

అరవిందులు 'పరిణామవాదాన్ని నమ్మారు. జడంనుంచి పదార్థంనుంచి ప్రాణం వచ్చిందనీ, ప్రాణంనుంచి తన్నుతాను తెలుసుకునే జ్ఞానం వచ్చిందనీ–ఈ జ్ఞానం మానవునిలో పరిపూర్ణత పొందటానికి ప్రయత్నిస్తూ ఉందనీ చెపుతారు. పరిణామం ఇంతటితో ఆగదు పరిణామంలోకి ఇంకోదశ రాబోతుందనీ ఒక అతిమానసిక శక్తి అని చెపుతారు. ఏదీ శూన్యంనుంచి రాదు. కనుక ఈ పరిణామంలో ఒక అంతస్సూత్రం కారణంగా, ఒక అంతస్సూత్రం వస్తూ ఉంది అంటారు. ఇంతకుముందు పరిణామం తెలియకుండా జరిగిందనీ, ఇక మానవునికి తన్ను తాను తెలుసుకునే జ్ఞానం ముందుకు సాగగలిగిన శక్తి వచ్చినది గనుక, మనకు తెలిసిన పరిణామం పొందగలమనీ, ఇందువల్ల ఆనందం, కాలం కలిసిరావటం జరుగుతుందని చెపుతున్నారు'. (పోస్టు చెయ్యని ఉత్తరాలు-గోపీచంద్.)

అతి మానస దివ్య చైతన్యంలోని మూడు దశలూ ఒకే దివ్య సత్యంలోని మూడు పక్షాలను అనుభవించే సత్యం ఒకటే



https://drive.google.com/drive/folders/10navgc6-ThX6QJ0w2ZZCxe7KMfDX82Uw 1/1

4/12/26, 6:43 PM IMG_3996.HEIC




అనుభవించడంలో పొందే ఆత్మచైతన్యస్థితులు వేరు. ఇవన్నీ అతి 'మానసంయొక్క పరిధిలోవే! అతిమానస ప్రథమ దశలో ఉన్న దివ్యైకత్వాన్ని రెండూ, మూడూ దశలో దివ్యానేకత్వ వైభవాన్ని పొందటం జరుగుతోంది' పరిణామంలో మానవ దశ వచ్చినప్పుడల్లా దిగువదశలను ఆ దశకు అనుకూలంగా మార్చుకోవాలని శ్రీ అరవిందులు చెప్పుతారు. మానసంగావచ్చినదశ, దిగువదశలను తన నియమాను కనుగుణంగా మార్చుకుంటుంది...ఇప్పుడు ఈ అతిమానసిక శక్తివల్ల వచ్చిన దృక్పథంతో మనస్సునీ, ప్రాణాన్నీ, శరీరాన్నీ మార్చు కోవలసివుంటుంది. అప్పుడు మానవుడు విరుద్ధశక్తుల కలయికకాక ఒకే ప్రవాహాన్ని ప్రతిబింబించే వాడుగా ఉంటాడు. అందువల్ల అతనే పరిణామం అవుతాడు.' (గోపీచంద్).

కవివే శ్రీ కమలాకర వేంకటరావుగారు 'విద్యాక్షేత్రంలోని అతి మానస దివ్య చేతన అవిద్యా క్షేత్రములోని కవతరించి అవర ప్రకృతిని రూపాంతరము చెందించుట ద్వారా మనఃప్రాణ దేహముల యందే దివ్యశీలను ప్రతిష్ఠింపవలసియున్నది. అతి మానసచేతన యందు లక్షితమైన అహంత్యతీలా వైభవమునకు చరమసాఫల్యసిద్ధి అప్పటికిగాని కలుగదు' అని అంటారు.

ఈ స్థితిని సంపూర్ణంగా అనుభవించిన శ్రీ మాదిరాజు వారు 'నేని క్షణం అనేక వాసంత మార్యుల కల్యాణ కాంతికి సంకేత స్థానం, నేనిక్షణం అనేక రస్నప్రవాహాల ఆనందనృత్యానికి ఆవిష్కరం' అంటూ కవితను ముగించి ధన్యులవుతారు.

(దీనిని వ్రాయుటకు (1) మహాయోగి అరవిందుడు – శ్రీ కాకుమాను తారానాథ్ - భారతి – మార్చి, ఏప్రిల్ 1972. (2) అరవిందుని సావిత్రి – శ్రీ కామజుషి సత్యనారాయణశర్మ– భారతి – మే 1972. (3) శ్రీ అరవింద విరచిత సావిత్రి – ఒక గాథ-ఒక ప్రతీక–శ్రీ వి. వి. యస్. రామదాసు–భారతి–జూన్ 1972 (4) శ్రీ అరవింద దర్శనంలోని అతి మానస తత్వ సమీక్ష – శ్రీ కమలాకర వేంకటరావు భారతి ఆగస్టు 1972– వ్యాసాలు తోడ్పడినాయి. రచయితలకు ధన్యవాదాలు.





https://drive.google.com/drive/folders/10navgc6-ThX6QJ0w2ZZCxe7KMfDX82Uw 1/1